క్లుప్తంగా

అనధికార నిర్మాణాలు తొలగించాలి

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ పక్కన ఉన్న చేపలు, మాంసం మార్కెట్‌లో అనధికార నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మార్కెట్‌లోని షాపుల యజమానులకు సూచించారు. బుధవారం మాంసం మార్కెట్‌ను మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి చైర్మన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సుమారు రూ.5 లక్షల ఖర్చుతో మాంసం మార్కెట్ వద్ద ఉన్న కాలువపై శ్లాబు వేసి పునర్నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేపలు, మాంసం విక్రయదారులు దుకాణాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.మల్లేశ్వరరావు, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మోరె బాబి, మున్సిపల్ ఏఈ హనుమంతరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని జిల్లా గ్రేడ్–1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. ఉపాధ్యాయుడు వినోద్‌కుమార్ ఇంగ్లిష్ హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇచ్చారు. తెలుగు ఉపాధ్యాయురాలు ప్రేమలత ఇంగ్లిషు ఉపయోగించకుండా తెలుగు మాట్లాడటంతో పోటీలు నిర్వహించారు. అనంతరం లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. శిక్షకులు డి.నాగేశ్వరరావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, చంద్రశేఖర్, గ్రంథాలయాధికారి ఎ.ప్రభ, సిబ్బంది శ్యామల, సత్యావతి పాల్గొన్నారు.

శరీర దారుఢ్యానికి క్రీడలు అవసరం



కంచికచర్ల : శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత వారం రోజుల నుంచి జిల్లా స్థాయిలో జైభీమ్ శ్రీనివాస్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు బుధవారంతో ముగియటంతో ఎమ్మెల్యే క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడారంగంలో రాణించే వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తగిన ప్రోత్సాహాన్ని అందజేస్తుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనపర్చాలన్నారు. మొదటి బహుమతి తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ వ్యవస్థాపకులు జైభీమ్ శ్రీనివాస్ రూ. 20,116, కేఎస్ఎస్‌బీబీ టీంకు అందజేశారు. ద్వితీయ బహుమతి జైభీం టీంకు రూ.15,016 ధనలక్ష్మీ జ్యూయలరీ యజమాని సూరవరపు మాధవరెడ్డి, తృతీయ బహుమతి వైవీ సర్కిల్ గొట్టుముక్కల టీంకు కేవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ యజమాని కేవీ కృష్ణారావు రూ.10,016, ప్రత్యేక బహుమతి కేజీసీ టీంకు రూ.3 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, నాయకులు చింతా రవీంద్రనాథ్, వేల్పుల శ్రీనివాసరావు, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ప్రారంభం

విస్సన్నపేట: స్థానిక విద్యుత్ శాఖ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ రాణి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణనాయక్, ఏడీఈ నారాయణ,ఏఈ విజయభాస్కర్ పాల్గొన్నారు.

వలంటీర్ల నిస్వార్థ సేవకు గుర్తింపు

- ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు
- కంచికచర్లలో వలంటీర్లకు సేవా పురస్కారాలు ప్రదానం



కంచికచర్లలో వలంటీర్‌కు సేవా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల : వలంటీర్లు అందిస్తున్న నిస్వార్థ సేవకు గుర్తింపుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏటా సత్కారాలు అందించటం హర్షణీయమని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం «వలంటీర్లకు వందనం» అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రజలకు విశిష్ట సేవలందించిన వలంటీర్లను శాలువాలతో సత్కరించారు. సేవా పురష్కారాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వలంటీర్లకు కేటాయించిన ఇళ్లలో ఎవరైనా అనారోగ్యానికి గురయితే సచివాలయంలో ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి వైద్యం, ఉచితంగా మందులు అందజేసేలా కృషిచేస్తున్నారని అన్నారు. వలంటీర్ల వ్యవస్థపై టీడీపీ నాయకులు ఈర్ష్య పడుతున్నారని, ప్రజలకు మంచి చేయవద్దనే ఆలోచనతో ఉందని ఆరోపించారు. ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. వలంటీర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, కంచికచర్ల, పరిటాల, గండేపల్లి, వేములపల్లి, చెవిటికల్లు సర్పంచులు వేల్పుల సునీత, యద్దనపూడి ఆనందజ్యోత్స్న, బొక్కా రవికుమార్, ఉయ్యూరు అనుమాయమ్మ, బుడ్డి విజయలక్ష్మి, నాయకులు నన్నపనేని నరసింహారావు, చింతా రవీంద్రనాథ్, కాలవ పెదబాబు, మార్త శ్రీనివాసరావు, వేల్పుల శ్రీనివాసరావు, పాపట్ల స్వామి, వేల్పుల రమేష్, పరిటాల రాము, ఎంపీడీఓ కే బాలశంకరరావు, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ నాగుల్‌మీరా, కనగాల రవికుమార్, షేక్ మీర్జావలి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పెండ్యాల(కంచికచర్ల) : మండలంలోని పెండ్యాల ముస్లిం ఏరియాల్లో అంతర్గత గ్రావెల్ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చేందుకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి పనిచేయాలన్నారు. మండల పరిషత్ నుంచి రూ.22 లక్షల నిధులు మంజూరయ్యాయని ఆ నిధులతో అన్ని అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు ముందుచూపుతో పనిచేయాలన్నారు. ఇప్పటికే గ్రామంలో రూ. 1.50కోట్ల నిధులతో ఎంపీపీ మలక్‌బషీర్ సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సీసీ రోడ్ల అభివృద్ధితో పాటు మురుగు పారుదలకోసం డ్రెయినేజీలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు షేక్ బడేహజరత్, నాయకులు షేక్ చాన్ బహదూర్, షేక్ గౌస్, ఆదియ్య, నరసింహారావు, మహమద్‌సా, వేల్పుల రమేష్, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లుగా ప్రజాసంక్షేమ పాలన

- ఎమ్మెల్యే జగన్‌మోహనరావు
- జయంతి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం



జయంతి గ్రామంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

జయంతి(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా చరిత్ర ఎరుగని సంక్షేమ పాలన సాగిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని జయంతి గ్రామంలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు పొందిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన మహిళా సాధికారితకు నిలువెత్తు నిదర్శనమన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజా సంకల్ప పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి మనసున్న ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని జగన్‌మోహనరావు గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండటంతో పాటు పూర్తి మద్దతు పలికి అఖండ విజయాన్ని అందించాలని ఆకాంక్షించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జగన్‌మోహనరావు తెలిపారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ ఇప్పల సుబ్బమ్మ, నాయకులు ఇప్పల కృష్ణారెడ్డి, శీలం సాంబిరెడ్డి, పలువురు నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.19.90 లక్షల ఆదాయం

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయానికి పలు వేలం పాటల ద్వారా రూ.19.90 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో నాగరాజు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం భక్తులు సమర్పించిన తలనీలాలు, షామియానాలకు వేలం నిర్వహించారు. భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునే హక్కుకు గ్రామానికి చెందిన గుడారు తిరుమలరావు రూ.16.90 లక్షలకు కైవసం చేసుకోగా ఆలయం వద్ద షామియానా ఏర్పాటుకు రూ. 3 లక్షలకు గ్రామానికి చెందిన గుడారు చైతన్య కుమార్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఏడాది పాటు పాటలు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనురాధ, కేసీపీ ప్రతినిధి రాంప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కులకు వేలం

వీరులపాడు: చేపల చెరువుల్లో చేపలు సాగు చేసుకుని ఫలసాయాన్ని పొందే హక్కులకు అధికారులు వేలం నిర్వహించారు. దీనికి సంబంధించి మత్స్యశాఖ అధికారులు వివరాలు తెలిపారు. మండల పరిధిలోని మత్స్యశాఖ ఆధీనంలో ఉన్న కొణతాలపల్లి, జుజ్జూరు, దాచవరం గ్రామాల్లో ప్రభుత్వ చెరువులు 1432 ఫసలి నుంచి 1433 ఫసలీ వరకు చేపలు పట్టుకునే హక్కులకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు మత్స్యశాఖ సహాయ ఇన్‌స్పెక్టర్ జాన్ లెనిన్ బాబు తెలిపారు. కొణతాలపల్లి గ్రామంలోని చెరువును నెమలిపురి ప్రసాదరావు రూ.24,500, జుజ్జూరు చెరువును గద్దల మహేష్ రూ.25 వేలు, దాచవరం చెరువును రూ.11,500 వంతున వేలంలో కై సవం చేసుకున్నారని ఆయన వివరించారు. తహసీల్దార్ ఆశయ్య నాయక్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



అనిగండ్లపాడులో రైతులకు విత్తనాలు అందజేస్తున్న సర్పంచ్ జ్యోతిబ్రహ్మం

అనిగండ్లపాడు (పెనుగంచిప్రోలు): రైతు భరోసా కేంద్రాలు రైతులకు విస్తృత సేవలు అందిస్తున్నాయని సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌బీకేలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించటంతో పాటు యంత్ర సామగ్రిని రాయితీపై అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గుమ్మడిదూర్రు గ్రామంలో సర్పంచ్ నక్కా కమల రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నక్కా సుధాకర్, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వి.వరలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాలలో లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, పీసీలు, బిల్ బుక్స్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మడం, నకిలీ విత్తనాలు విక్రయించడం నేరం అన్నారు. విత్తనాలు ఎంఆర్పీ రేటు కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నందిగామ: మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణ పరిధిలో మొత్తం 8 ఖాళీలు ఉన్నాయన్నారు. అభ్యర్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, 18 సంవత్సరాలు పైబడి 35 సంవత్సరాలు లోపు ఉన్న వారు గ్రామ, వార్డ్ సచివాలయ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 7వ తేదీలోగా దరఖాస్తు చేయాలని కోరారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

–కమిషనర్ డాక్టర్ జయరాం

నందిగామ: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం అన్నారు. పట్టణంలోని 8వ సచివాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది మూమెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. అనంతరం సచివాలయానికి వచ్చే వారితో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సచివాలయం ద్వారా అందుతున్న సేవలు సకాలంలో అందేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌ను ఫాలో కావాలన్నారు.

విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం



అనిగండ్లపాడు గ్రంథాలయంలో విద్యార్థులు

పెనుగంచిప్రోలు: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి విజ్ఞానాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందని పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు గ్రంథాలయాధికారులు ఇంజం మధు, మధుబాబు అన్నారు. వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం గ్రంథాలయాల్లో విద్యార్థులతో కథలు చదివించారు. నీతి వ్యాఖ్యలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డుల్లో అభివృద్ధే అజెండాగా ముందుకు..

- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ రాఘవేంద్ర




మాట్లాడుతున్న చైర్మన్ రాఘవేంద్ర



పాలక, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం

జగ్గయ్యపేట అర్బన్: అన్ని వార్డుల్లో అభివృద్ధే అజెండాగా ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. బుధవారం మధ్యాహ్నం మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో రాఘవేంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. అజెండాలోని 114 నుంచి 117 వరకు అంశాలపై మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ మినీ షాపింగ్ కాంప్లెక్స్‌లో లీజుదారులు భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉండటానికి మున్సిపల్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. దీనిపై ప్రతిపక్ష సభ్యురాలు కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ బకాయిలు చెల్లించాల్సిన వారిపై ఏ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. వెంటనే నోటీసులు జారీచేయాలని ఆర్‌ఐ రత్నాంజలిని చైర్మన్ రాఘవేంద్ర ఆదేశించారు. ప్రతిపక్ష సభ్యులు పేరం సైదేశ్వరరావు, కంచేటి గీతారాణి తదితరులు మాట్లాడుతూ అన్ని పనులు పాలకవర్గ సభ్యుల వార్డుల్లోనే చేస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసువచ్చారు. దీనిపై కోఆప్షన్ సభ్యుడు సాయి చైతన్యశర్మ మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులకు వార్డుల్లో చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదన్నారు. వారి వార్డుల్లో ఎమ్మెల్యే ఉదయభాను ఆధ్వర్యంలో రూ.14 కోట్లతో చిల్లకల్లు–జగ్గయ్యపేటకు 4 లైన్ల రోడ్డు నిర్మాణం, రూ.90 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించిన విషయం కనిపించడం లేదా అన్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఏ వార్డులో వివక్షత జరిగిందో స్క్రీన్ మీద చూపిస్తే తేటతెల్లమవుతుందని వట్టెం మనోహర్ సూచించడంతో చైర్మన్ సమావేశం ఏర్పాటుచేసి పనుల కేటాయింపును స్క్రీన్ మీద చూపిస్తామన్నారు. దీనిపై 8వ వార్డు కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కంట్రాక్టర్లను బెదిరిస్తే అభివృద్ధి ఆగదన్నారు. రూ.14 కోట్లతో చిల్లకల్లు–జగ్గయ్యపేట రహదారి నిర్మిస్తుండగా శ్రీరాం తాతయ్య కంట్రాక్టర్‌ను బెదిరించి ఆటంకం కల్పించాలని చూశాడని, కాని సదరు కంట్రాక్టర్ మరింత వేగంగా నిర్మాణం చేపట్టాడన్నారు. కంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఉదయభాను ధైర్యం చెప్పి సీఎం వైఎస్ జగనన్న సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు చేయించారన్నారు. పట్టణంలో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో అక్రమ లేఆవుట్లు నడుస్తున్నాయని పాలకవర్గ సభ్యులు వట్టెం మనోహర్, పందుల రోశయ్య తెలిపారు. దీనివల్ల మున్సిపాలిటీకి రావాల్సిన 10 శాతం ఆదాయం సుమారు రూ.3 కోట్లు కోల్పోయిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 4 ఏళ్ల సంక్షేమ పాలన పూర్తయినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సభ్యుడు మనోహర్ ప్రకటించడంతో పాలకవర్గ సభ్యులు లేచి చప్పట్లతో హర్షం తెలియజేశారు. వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా, కౌన్సిలర్లు నూకల సాంబ, వెంకట్రావు, కొలగాని రాము, ఖాదర్‌బాబు, వెంకట్, శాంతకుమారి తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. అనంతరం అజెండాలోని 127 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిషనర్ మల్లేశ్వరరావు, అందరు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సినీ నటుడు కృష్ణ జయంతి వేడుకలు



ముసునూరు: సినీ రంగంలో డేరింగ్ అండ్ డాషింగ్ హీరోగా అభిమానుల హృదయాలలో నిలిచిపోయిన సూపర్‌స్టార్ కృష్ణ సదా స్మరణీయులని మండల పౌరాణిక నాటక కళాకారుల సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు కూసం మార్కండేయులు, సత్యనారాయణ పేర్కొన్నారు. చెక్కపల్లి సెంటర్, వాటర్‌ట్యాంక్ సెంటర్లలో ఆ సమాఖ్య, కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సినీ నటశేఖరుడు కృష్ణ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పౌరాణిక నాటక కళాకారులు కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కళాకారులు, అభిమానులు నాగేశ్వరరావు, నాగరాజు, వసంతరావు, శ్రీనివాస్, రాంబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ముసలయ్య పాల్గొన్నారు.


పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించండి



కంచికచర్లలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కంచికచర్ల : వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖ గ్రంథాలయ గ్రంథపాలకుడు అల్లూరు రామచంద్రుడు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుస్తక బాండాగారంలో విజ్ఞానం, వినోదం, ఉద్యోగం, పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉదయం పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొగాకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వాడకం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు, స్కౌట్ ఉపాధ్యాయులు షేక్ ఇస్మాయేల్, దారం ప్రసాద్, రచయిత నీలం సర్వేశ్వరరావు, ఐఈఆర్డీ ఉపాధ్యాయుడు ఎం కనకారావు, మాజీ గ్రంథపాలకుడు రంగిశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిట



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద క్రయ విక్రయ దారులు

నందిగామ: పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం బుధవారం క్రయ విక్రయ దారులతో కిటకిటలాడింది. సోమవారం నుంచి సర్వర్లు పనిచేయకపోవడంతో గత రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎటువంటి లావాదేవీలు జరగలేదు. ఈ నేపథ్యంలో బుధవారం సర్వర్లు యథావిధిగా పనిచేయడంతో ఉదయం నుంచి రాత్రి వరకు క్రయ విక్రయ దారులతో కార్యాలయం కిటకిటలాడింది. ఒక్కరోజులోనే 70 రిజిస్ట్రేషన్లు జరిగాయని సబ్ రిజిస్ట్రార్ విద్యాధరణి తెలిపారు. సాధారణంగా ప్రతిరోజు 20 నుంచి 30 రిజిస్ట్రేషన్లు ఉంటాయని రెండు రోజులుగా సర్వర్లు పనిచేయకపోవడంతో ఒకేరోజులో చేయవలసి వచ్చిందని అన్నారు.

సీఈని కలిసిన యూనియన్ నాయకులు



ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ పి.నవీన్‌గౌతమ్‌ను వైఎస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–319 నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్మికులు సమస్యలు ఆయనకు వివరించారు. ఎన్టీటీపీఎస్ సంస్థ అభివృద్ధికి సహకరించాలని సీఈ సూచించారు. అధ్యక్షుడు షేక్ జానీ షరీఫ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మందా నాగమల్లేశ్వరరావు, జంపాని ఉషా పాల్గొన్నారు.